## క్లుప్తంగా

### అందుబాటులో ఎరువులు



ఎరువులను తనిఖీ చేస్తున్న ఏఓ

**రామచంద్రపురం రూరల్:** మండలంలోని ఆర్బీకేల్లో ఖరీఫ్‌కు సంబంధించి ఎరువులు అందుబాటులో ఉన్నాయని, వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎస్.సత్యప్రసాద్ అన్నారు. కందులపాలెంలో ఆర్బీకేల్లో ఉన్న ఎరువులను ఆయన శనివారం తనిఖీ చేశారు. పీఎం కిసాన్‌కు ఈ–కేవైసీ చేసుకునేందుకు ఈనెలాఖరు వరకు అవకాశం ఉందని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈనెల 15 లోపు నారుమడులు వేసుకొని నాట్లు తొందరగా పూర్తి చేసుకోవాలని సూచించారు.

### రేపటి నుంచి జగనన్న సురక్ష గ్రామ సభలు

**కపిలేశ్వరపురం:** మండలంలోని గ్రామాల్లో ఈ నెల 10వ తేదీ నుంచి జగనన్న సురక్ష గ్రామ సభలు నిర్వహించనున్నట్టు తహసీల్దార్ కొమరం సూర్యారావు, ఎంపీడీఓ ఎం.రామకృష్ణారెడ్డి తెలిపారు. ఎంపీడీఓ ఎం.రామకృష్ణారెడ్డి నాయకత్వంలోని బృందంలో డీటీ సీహెచ్.బాలాజీ సభ్యులుగా ఉంటారు. మరో బృందానికి తహసీల్దార్ కొమరం సూర్యారావు నాయకత్వం వహించబోతుండగా విద్యుత్ శాఖ ఏఈ ఎస్.సాల్మన్‌రాజు, తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ వై.శ్రీనివాసరావు సభ్యులుగా ఉంటారు. 10న అంగర- 01 సచివాలయం, 11న టేకి, 12న పడమర ఖండ్రిక, 13న వాకతిప్ప, 14న టేకి- 2 సచివాలయం, 15న కోరుమిల్లి- 01 సచివాలయం, 17న నల్లూరు, 18న కపిలేశ్వరపురం- 01 సచివాలయం, 19న మాచర, 20న తాతపూడి, 21న కోరుమిల్లి- 02 సచివాలయం, 22న వల్లూరు, 24న కపిలేశ్వరపురం-02 సచివాలయం, 25న అద్దంకివారిలంక, 26న కేదారిలంకలలో గ్రామ సభలను నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ, తహసీల్దార్ తెలిపారు.

### వైభవ వేంకటేశునికి విశేష పూజలు

**కపిలేశ్వరపురం:** అంగరలోని శ్రీ వైభవ వేంకటేశ్వరస్వామికి శనివారం విశేష పూజలు జరిగాయి. స్థానిక స్వామి ఆలయంలో భక్తులు అభిషేకాలు చేశారు. ఆలయ ప్రధానార్చకుడు బాల బాలాజీ ఆధ్వర్యంలోని వేద పండితులు స్వామి నిలువెత్తు విగ్రహాన్ని పుష్పాలతో అలంకరించారు. గ్రామంతో పాటు వెదురుమూడి, కపిలేశ్వరపురం, తాతపూడి, టేకి, మాచర, కోరుమిల్లి తదితర గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. దూరపు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు దాతలు, ఆలయన నిర్వాహక కమిటీ అన్నదానం చేశారు.

### కేసుల ఉపసంహరణకు సీఎం సానుకూలం

**మండపేట:** కురుక్షేత్ర మహాసభ సందర్భంగా మాదిగలపై పెట్టిన కేసుల ఉపసంహరణకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సానుకూలంగా స్పందించడం శుభ పరిణామమని వైఎస్సార్ సీపీ ఏడిద గ్రామ కమిటీ అధ్యక్షుడు పలివెల సుధాకర్ అన్నారు. ఏడిదలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. 2017 కురుక్షేత్ర మహాసభలో పాల్గొన్న పలువురు విద్యార్థులు, పోరాట సంఘాల కార్యకర్తలపై గత ప్రభుత్వం కేసులు నమోదు చేసిందన్నారు. వీటిని ఉపసంహరించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున, ఎంపీ నందిగం సురేష్, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కె. కనకారావులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి కోరగా ఆయన సానుకూలంగా స్పందించారని సుధాకర్ తదితరులు ఆనందం వ్యక్తం చేశారు. ఎంపీటీసీ సభ్యురాలు తాతపూడి ఉష, ఎమ్మార్పీఎస్ నాయకులు మందపల్లి రవీంద్ర, చంద్రమళ్ల బులివీరయ్య, పైడిమళ్ల పెద్దబ్బు, తాతపూడి రాజు, జక్కరయ పాల్గొన్నారు.

### మాతాశిశు మరణాల నివారణకు కృషి

**మండపేట:** ఆహారం, ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించడం ద్వారా మాతా శిశు మరణాలను అరికట్టేందుకు ప్రభుత్వం, నూరా హెల్త్ సంయుక్తంగా కృషి చేస్తున్నాయని నూరా హెల్త్ ప్రతినిధి డాక్టర్ రేష్మి అన్నారు. శిశువుకు పాలిచ్చే విధానం, తీసుకోవాల్సిన ఆహారం, ఆరోగ్య జాగ్రత్తలపై శనివారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో గర్భిణులు, బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా డాక్టర్ రేష్మి మాట్లాడుతూ గర్భం దాల్చినప్పటి నుంచి డెలివరీ, శిశువు పోషణ తదితర అంశాలకు సంబంధించిన హెల్త్ ఎడ్యుకేషన్‌పై గర్భిణీలు, బాలింతలతో పాటు వారి కుటుంబ సభ్యులు అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు.ఈ విషయమై ఇప్పటికే విజయవాడలో రాష్ట్రంలోని 259 ఆస్పత్రుల నుంచి కొంతమంది నర్సులకు శిక్షణ ఇచ్చామన్నారు. సూపరింటెండెంట్ డాక్టర్ రాధాకుమారి, వైద్యులు ప్రియాంక, భావన, హెడ్ నర్సు మాధురి తదితరులు పాల్గొన్నారు.

### 80 మందికి కంటి పరీక్షలు

**కపిలేశ్వరపురం:** మండలంలోని టేకి గ్రామంలో శనివారం అంగరకు చెందిన సూర్య ప్రాథమిక కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి ప్రారంభించారు. 80 మందికి ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఐదుగురికి ఉచితంగా శస్త్ర చికిత్స చేయించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పలివెల మధు, వైఎస్సార్ సీపీ నాయకుడు మేడిశెట్టి దుర్గారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గొల్లపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ వెంకటసుబ్బారావు



ద్రాక్షారామలో వైఎస్సార్ జయంతి వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ భవాని తదితరులు



పామర్రులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేస్తున్న పార్టీ శ్రేణులు

# రైతు బాంధవుడు వైఎస్సార్

- మంత్రి వేణుగోపాలకృష్ణ
- ఘనంగా రాజశేఖరరెడ్డి జయంతి

**రామచంద్రపురం:** ప్రజల క్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పథకాలను ప్రవేశపెట్టి, రైతు బాంధవుడిగా, సంక్షేమ సారథిగా ప్రజల గుండెల్లో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారని రాష్ట్ర బీసీ సంక్షేమ, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. డాక్టర్ వైఎస్సార్ 74వ జయంతిని రామచంద్రపురం నియోజకవర్గంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న వైఎస్సార్ విగ్రహానికి మంత్రి వేణు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ నేతలకు పంచారు. వైఎస్సార్ జయంతి పురస్కరించుకుని రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల మదిలో వైఎస్సార్ చెరగని ముద్ర వేశారన్నారు. సంక్షేమమే ధ్యేయంగా పాలించిన రాజశేఖరరెడ్డి ఆశయాలను ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగిస్తున్నారని మంత్రి వేణు అన్నారు. తండ్రి బాటలోనే తనయుడు కూడా సంక్షేమ సారథిగా నిలుస్తున్నారన్నారు. ప్రజల కష్టాలను దగ్గరుండి చూసిన జగన్‌మోహన్‌రెడ్డి వారి క్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని రైతులకు ఉచిత పంటల భీమా సొమ్ము రూ.4.53 కోట్ల చెక్కును రైతులకు మంత్రి వేణు అందజేశారు. అనంతరం ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, వైస్ చైర్మన్ చింతపల్లి నాగేశ్వరరావు, జెడ్పీటీసీ ఓబిలినేని శ్రీవరలక్ష్మి, ఎంపీపీ అంబటి భవాని, వైస్ ఎంపీపీ నరాల రాజ్యలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ పందు గోవిందరాజు, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్, నాయకులు పెంటపాటి శ్రీను, కంచుమర్తి బాబూరావు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని అన్నపూర్ణ థియేటర్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నేతలు, స్థానికులు పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు గుబ్బల గణ తదితరులు పాల్గొన్నారు.



రామచంద్రపురం పట్టణంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి వేణు

**కాజులూరులో..**

**కాజులూరు:** తెలుగు రాష్ట్రాల ప్రజల మనస్సులో దివంగత సీఎం వైఎస్సార్ సుస్థిర స్థానం ఏర్పరచుకున్నారని జెడ్పీటీసీ వనుం వెంకటసుబ్బారావు అన్నారు. మండల గ్రామాల్లో శనివారం వైఎస్సార్ జయంతి ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, పూలమాలలు వేసి నివాళులర్పించారు. గొల్లపాలెం వైఎస్సార్ జంక్షన్‌లో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోతురాజు బాబురావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ వనుం వెంకటసుబ్బారావు పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేశారు. కాజులూరు కృష్ణుని గుడి సెంటర్‌లో సర్పంచ్ దండంగి సరోజిని ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మాత భారతి పాల్గొని వైఎస్సార్ జయంతి కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు. మొగలిపాలెం వైఎస్సార్ మందిరంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు తాడిగనిరెడ్డి మహానేత విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి పేదలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. కార్యక్రమాల్లో డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ పెంకే సత్యనారాయణ, మండల శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు పెంకే విశ్వేశ్వరరావు, నాయకులు యాళ్ల నరసింహమూర్తి, సలాది నానాజీ, యాళ్ల సత్తిబాబు, మాత నాగరాజు, మేడిశెట్టి సూరిబాబు, మేడిశెట్టి శ్రీను, వెంటపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**రూరల్‌లో..**

**రామచంద్రపురం రూరల్:** పలు సంక్షేమ పథకాలతో పేదల పెన్నిధిగా వారి మనస్సులో నేటికీ వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచి ఉన్నారని ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వాసంశెట్టి శ్రీనివాసకుమార్(శ్యాం) అన్నారు. వైఎస్సార్ జయంతి వేడులకను రామచంద్రపురం మండలం ద్రాక్షారామలో ఘనంగా నిర్వహించారు. ప్రధాన సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నేతలు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మేర్నీడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ అంబటి భవాని, వైస్ ఎంపీపీలు శాఖా బాబి, నరాల రాజ్యలక్ష్మి, సర్పంచ్ కొత్తపల్లి అరుణ, పార్టీ నాయకులు టేకుమూడి సత్యనారాయణ, కట్టా గోవిందు, అంబటి తుకారాం తదితరులు పాల్గొన్నారు.

**కపిలేశ్వరపురం:** సామాన్యుల గుండెల్లో గూడు కట్టుకున్న వైఎస్సార్ జీవితం స్ఫూర్తిదాయకమని ఆయన జయంతి కార్యక్రమంలో పాల్గొన్న వక్తలన్నారు. మండలంలోని 19 గ్రామాల్లో వైఎస్సార్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. జెడ్పీటీసీ సభ్యుడు పుట్టపూడి అబ్బు, ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, మండల సాగు సలహా మండలి చైర్మన్ పుట్టా కృష్ణమూర్తి, సర్పంచుల సమాఖ్య నియోజకవర్గ అధ్యక్షులు వీధి వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు వాసా కోటేశ్వరరావు, వివిధ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు పలు గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. తాతపూడి, కపిలేశ్వరపురం, అంగర, పడమర ఖండ్రిక, వెదురుమూడి, వల్లూరు, నల్లూరు, నిడసనమెట్ట, వడ్లమూరు, అచ్యుతాపురం, కాలేరు, నల్లూరు, టేకి, మాచర, కోరుమిల్లి, నాగుల చెరువు, వాకతిప్ప, అద్దంకివారిలంక, కేదారిలంక గ్రామాల్లో సందడి నెలకొంది.

**రాయవరం:** మండలంలోని పసలపూడిలో హెల్పింగ్ హ్యాండ్స్ మినిస్ట్రీస్ అధినేత చిన్నం వెంకట పుల్లేష్ ఆధ్వర్యంలో వైఎస్ జయంతి నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నేత వేగుళ్ల పట్టాభిరామయ్యచౌదరి, మండపేట ఏఎంసీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యురాలు నల్లమిల్లి మంగతాయారు, ఎంపీపీ నౌడు వెంకటరమణ, వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శి కొవ్వూరి త్రినాథరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సత్తి వెంకటరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి రాధాకృష్ణ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్తి వెంకటరెడ్డి సౌజన్యంతో 150 మంది మహిళలకు చీరలు, 25 మందికి పంచెలు, తువ్వాళ్లు పంపిణీ చేశారు. అలాగే ఇరువురు ఆదర్శ రైతులకు సన్మానించారు. కార్యక్రమంలో చింతా సుబ్బారెడ్డి, చైతన్య రాజబాబు, చింతా రామ్మోహన్ రెడ్డి, చిన్నం అపర్ణాదేవి పాల్గొన్నారు.

**పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ**

పసలపూడిలో వైఎస్సార్ సీపీ నేత డి.రామచంద్రారెడ్డి సౌజన్యంతో పంచాయతీ పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. సర్పంచ్ కడలి పద్మావతి, ఉప సర్పంచ్ పి.సాయి రామ్మోహన్‌రెడ్డి, చింతా రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే సోమేశ్వరంలో సర్పంచ్ ఆరిఫ్ ఆధ్వర్యంలో రైతు దినోత్సవం నిర్వహించారు. రైతుల సమక్షంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం లైవ్ ప్రోగ్రాం వీక్షించారు. ఏవో కొప్పిశెట్టి ప్రభాకర్, సొసైటీ చైర్మన్ నల్లమిల్లి వీర్రాఘవరెడ్డి, ఎంపీటీసీ కాళ్ల అప్పారావు పాల్గొన్నారు.



టేకిలో వైఎస్సార్‌కి నివాళి అర్పిస్తున్న, ప్రజాప్రతినిధులు, అభిమానులు



పసలపూడిలో పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న రామచంద్రారెడ్డి తదితరులు

### ఘనంగా వైఎస్సార్ జయంతి

**కె.గంగవరం:** దివంతగ మాజీ సీఎం వైఎస్సార్ జయంతిని అభిమానులు, పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ కాలనీ వద్ద ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద ఎంపీపీ పంపన నాగమణి, జెడ్పీటీసీ ఓబులనేని శ్రీవరలక్ష్మి, డీసీఎంఎస్ డైరెక్టర్ పెట్టా శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. బీసీ నాయకులు పంపన సుబ్బారావు, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు బత్తుల అప్పారావు, నాయకులు ఎస్.వెంగళరావు, చీకట్ల గోపాలం, సాదె కపిల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యర్రపోతవరంలోని రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద సర్పంచ్ పిల్లి రాంబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. పామర్రు-యండగండి సెంటర్లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి వి.సూరిబాబు తదితరులు పూలమాల వేసి నివాళులర్పించి స్వీట్లు పంచారు.

### మండపేట పట్టణం, మండలంలో..

**మండపేట:** ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల గుండెల్లో గూడు కట్టుకున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి ఈన్నారు. వైఎస్సార్ 74వ జయంతిని శనివారం మండపేటలో ఘనంగా నిర్వహించారు. చైర్‌పర్సన్ దుర్గారాణి, పార్టీ జగ్గంపేట నియోజకవర్గ పరిశీలకుడు వేగుళ్ల పట్టాభిరామయ్య చౌదరి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి రాజుబాబు ముఖ్య అతిథులుగా హాజరై మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి అందరికి స్వీట్లు పంచారు. అలాగే పార్టీ అర్బన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు ఆధ్వర్యంలో ప్రభుత్వాస్పత్రిలో బాలింతలు, గర్భిణులు, రోగులకు పండ్లు పంచారు. ఆదర్శ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థలో పేదలకు అన్నదానం చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు పిల్లి గణేశ్వరరావు, వేగుళ్ల నారయ్య, విప్ పోతంశెట్టి ప్రసాద్, షేక్, జంగమ కార్పొరేషన్ల డైరెక్టర్లు ఆలీఖాన్‌బాబా, మీగడ శ్రీనివాసరావు, మండపేట శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు పంపన శ్రీనివాస్, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



మండపేటలో బాలింతలకు పండ్లు అందజేస్తున్న చైర్‌పర్సన్ దుర్గారాణి, పట్టాభి, రాజుబాబు తదితరులు

మండలంలోని ఏడిద గ్రామంవలో జెడ్పీటీసీ సభ్యురాలు కుడిపూడి భవాని, సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, వైస్ ఎంపీపీ పసుమర్తి నాగబాబు, సొసైటీ చైర్‌పర్సన్ రామిశెట్టి శ్రీహరిబాబు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పలివెల సుధాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అర్తమూరులో సర్పంచ్ గొలుగూరి అన్నపూర్ణ, మండల మాజీ ఉపాధ్యక్షుడు విజయభాస్కరరెడ్డి దంపతులు కేక్ కట్‌చేసి వేడుకలు నిర్వహించారు. పార్టీ నాయకులు గొలుగూరి సందీప్‌రెడ్డి, సత్తి సత్యనారాయణరెడ్డి, భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కేశవరంలో వైఎస్ విగ్రహానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు, ఎంపీపీ వుండమట్ల శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు కొప్పిరెడ్డి ప్రసాద్, తుపాకుల ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు. ద్వారపూడిలో సర్పంచ్ ఈతకోట కిన్నెర, ఉపసర్పంచ్ తులా శేషారావు, ఏఎంసీ వైస్ చైర్మన్ చిక్కాల శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దంతులూరి శ్రీరామవర్మ, ఏఎంసీ మాజీ చైర్మన్ తులా శ్రీరంగారావు, వైస్ ఎంపీపీ గజ్జి వెంకటరమణ, సేవాదళ్ మండల కన్వీనర్ పోతుల రాంబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాలతోడులో సర్పంచ్ పిల్లా వెంకటలక్ష్మి, మెర్నిపాడులో సర్పంచ్ గారపాటి సౌజన్య, మారేడుబాకలో సర్పంచ్ మట్టపర్తి గోవిందరాజులు, జెడ్.మేడపాడులో గ్రామ కమిటీ అధ్యక్షుడు తోరం శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు దేవు ప్రసాద్‌నాయుడు, వై. సీతానగరంలో ఉప సర్పంచ్ వరదా చక్రవర్తి ఆధ్వర్యంలో వైఎస్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

# గడపగడపకూ సంక్షేమ కాంతులు

- మంత్రి వేణుగోపాలకృష్ణ
- టి.మామిడాడ, తర్లంపూడిలో గడప, గడపకూ..

**కాజులూరు:** సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో గడప, గడపకూ సంక్షేమ కాంతులు విరజిమ్ముతున్నాయని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. మండలంలోని టి.మామిడాడ, తర్లంపూడి గ్రామాల్లో మంత్రి వేణుగోపాలకృష్ణ శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.

టి.మామిడాడలో ఎంపీపీ మాత భారతి ఆధ్వర్యంలోనూ, తర్లంపూడిలో సర్పంచ్ నరాల బాలరాజు ఆధ్వర్యంలోనూ వలంటీర్లు, పార్టీ కార్యకర్తలతో ఇంటింటికీ వెళ్లి జగనన్న పథకాల ద్వారా ఏప కుటుంబానికి ఎంతెంత లబ్ధి చేకూరిందో వివరిస్తూ ప్రభుత్వ పథకాలు వారు మరింత సద్వినియోగం చేసుకునేలా మంత్రి వేణుగోపాలకృష్ణ అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి అనుగుణంగా సీఎం జగన్ మంచి పథకాలను రూపొందించటమే కాకుండా దళారుల ప్రమేయం లేకుండా నేరుగా వాటిని లబ్ధిదారులకు అందజేయటంలోనూ సఫలీకృతులయ్యారన్నారు. వలంటీరు వ్యవస్థ అందుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఇంత చక్కటి పాలన నిరంతరం అందాలంటే ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వచ్చిన వైఎస్సార్ సీపీని గెలిపించాలన్నారు.

కార్యక్రమంలో జెడ్పీటీసీ వనుం వెంకటసుబ్బారావు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గుత్తుల బుల్లిరాజు, స్థానిక మాజీ సర్పంచ్‌లు వై.పోతురాజు, నురుకుర్తి శ్రీనివాసరావు, టేకుమూడి దుర్గారావు, కుయ్యేరు సర్పంచ్ పిల్లి కృష్ణమూర్తి, రామచంద్రపురం వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్లు దంగేటి అరుణ్‌కుమార్, సూరంపూడి బాను, తలాటం వీరన్న, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



తర్లంపూడిలో సంక్షేమ పథకాల లబ్ధిని మహిళకు వివరిస్తున్న మంత్రి వేణుగోపాలకృష్ణ

# అరుణాచలం తీర్థయాత్ర

**కొత్తపేట:** శ్రావణ పూర్ణిమ సందర్భంగా ఏపీఎస్‌ఆర్టీసీ రావులపాలెం డిపో నుంచి అరుణాచలం యాత్ర ప్రత్యేక స్పెషల్ బస్ సర్వీసు నడుపుతున్నట్టు ఆ డిపో మేనేజర్ కేడీఎంఎస్ కుమార్ తెలిపారు. శనివారం కొత్తపేటలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అరుణాచలం గిరి ప్రదక్షిణ విశిష్టత, భక్తుల ఆసక్తిని దృష్టిలో పెట్టుకుని అక్కడికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్ సర్వీసు నడుపుతున్నట్టు తెలిపారు. ఈ నెల 30 నుంచి వచ్చే నెల 2 వరకూ 4 రోజుల యాత్రలో తిరుత్తణి, కాంచీపురం, అరుణాచలం, శ్రీపురం, శ్రీకాళహస్తి, విజయవాడ క్షేత్రాలను దర్శనం చేయిస్తారని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక యాత్రకు సంబంధించి సూపర్ లగ్జరీ బస్ సర్వీసు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. టిక్కెట్ ధర రూ.3,000 అని పేర్కొన్నారు. అరుణాచలం యాత్రకు వెళ్లే భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. టిక్కెట్లు, ఇతర వివరాలకు అసిస్టెంట్ మేనేజర్, సెల్ 7382911871కు ఫోన్ చేసి సంప్రదించాలని పేర్కొన్నారు.



# రోగులకు సంతృప్తికరంగా వైద్య సేవలు

**కొత్తపేట:** వివిధ అనారోగ్య లక్షణాలతో ఆస్పత్రికి వచ్చిన ప్రతి రోగి సంతృప్తిగా తిరిగి వెళ్లేలా వైద్యులు, సిబ్బంది వైద్య సేవలు అందించాలని వైద్య విధాన పరిషత్ జిల్లా ఆస్పత్రుల వైద్య సేవల సమన్వయ అధికారి డాక్టర్ ఎస్‌పీపీ పద్మశ్రీరాణి సూచించారు. ఆమె శనివారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి ఆస్పత్రిలో వివిధ విభాగాలు, వైద్యులు, సిబ్బంది పనితీరు పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది హాజరు, వైద్య సేవల రిజిస్టర్లు, ఓపీ, ఇన్ పేషెంట్ల సంఖ్య పరిశీలించారు. స్థానిక పీఎస్‌సీఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ మునునూరి వెంకటేశ్వరరావు పలు అంశాలను ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. ఆస్పత్రిలో వైద్య సేవలకు సంబంధించి వైద్యుల నియామకంతో పాటు అవసరం మేరకు ఇతర ఆస్పత్రుల నుంచి డిప్యుటేషన్‌పై కూడా తీసుకువచ్చి సేవలందిస్తున్నట్టు తెలిపారు. ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ నాగేంద్రప్రసాద్ పర్యవేక్షణలో ఆస్పత్రి పనితీరును స్థానికులతో పాటు డీసీహెచ్ఎస్ పద్మశ్రీ ప్రశంసించారు.



కొత్తపేట ప్రభుత్వ ఆస్పత్రిలో రికార్డులు పరిశీలిస్తున్న డీసీహెచ్ఎస్ పద్మశ్రీరాణి

# ఎంఎస్ఎస్‌సీలో మండపేట టాప్

పోస్టల్ ఉద్యోగులకు ఉన్నతాధికారుల ప్రశంసలు

**మండపేట:** మహిళల ఆర్థిక భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా సేవింగ్స్ సమ్మాన్ సర్టిఫికెట్ (ఎంఎస్ఎస్‌సీ) ఖాతాలు తెరవడంలో మండపేట హెడ్ పోస్టాఫీసు రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో టాప్‌లో నిలిచింది. రూ.1000 నుంచి రూ. రెండు లక్షల వరకు డిపాజిట్ చేస్తే రెండేళ్ల కాలపరిమితిపై అత్యధికంగా 7.5 శాతం వడ్డీ ఇచ్చే ఈ పథకాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ఏప్రిల్‌లో ప్రారంభించారు. పథకం ప్రయోజనాలను వివరిస్తూ మండపేట పోస్టల్ ఉద్యోగులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఒక రోజులో అత్యధికంగా 73 ఖాతాలు తెరవడం గమనార్హం. ఇప్పటి వరకు 200లకు పైగా అకౌంట్లు తెరిచారు. అంకిత భావంతో పనిచేసి అత్యధిక ఖాతాలు తెరిచిన మండపేట పోస్టల్ సిబ్బందిని అభినందిస్తూ శనివారం రాజమహేంద్రవరం పోస్టల్ సూపరింటెండెంట్ పి.కోమల్‌కుమార్ ప్రశంసాపత్రాన్ని పంపారు. మండపేట పోస్టాఫీసులో ఉద్యోగులందరూ శనివారం స్వీట్లు పంచి వేడుకలు నిర్వహించుకున్నారు. ఉద్యోగులకు రిటైర్డ్ పోస్టుమాస్టర్ టపా పుల్లేశ్వరరావు అభినందనలు తెలిపారు.



ప్రశంసా పత్రాన్ని చూపుతున్న మండపేట పోస్టల్ ఉద్యోగులు

### డెంగీపై అప్రమత్తంగా ఉండండి

**మామిడికుదురు:** డెంగీ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎయిడ్స్, లెప్రసీ, టీబీ అధికారిణి, డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ సీహెచ్‌వీ భారతలక్ష్మి సూచించారు. ఆమె శనివారం లూటుకుర్రు పీహెచ్‌సీని సందర్శించారు. డ్రైడే–ఫ్రైడే కార్యక్రమం జరుగుతున్న తీరును పరిశీలించి దానిపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు. వైద్య సేవలను ప్రజలకు చేరువ చేసేందుకు ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. కుష్ఠు వ్యాధి నివారణ పక్షోత్సవాల్లో భాగంగా జరుగుతున్న సర్వేను ఆమె పరిశీలించారు. కుష్ఠు వ్యాధి అనుమానితుల నుంచి శాంపిల్స్ సేకరించి పంపించాలన్నారు. వర్షాకాలం కావడంతో డెంగీ వ్యాధి ప్రబలే ప్రమాదం ఉందని, దీనిపై ప్రజలకు చైతన్యం కలిగించాలని సూచించారు. కార్యక్రమాల్లో డాక్టర్లు ఎం.స్పందన, డీవీ సత్యం, ఎస్‌టీఎల్‌ఎస్ రాఘవేంద్ర, ఎస్‌యూఓ రాజశేఖర్ పాల్గొన్నారు.

# మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

**ఆలమూరు:** మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటును అందించాలని సంగీత శ్రీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు విప్రసాదం అన్నారు. రాష్ట్ర జీవ వైవిధ్య మండలి సహకారంతో సర్పంచ్‌లు నేలపూడి లావణ్య, చింతపల్లి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఆలమూరు, సూర్యారావుపేట గ్రామాల్లో శనివారం మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని వారు సూచించారు. ఈ సందర్భంగా 100 రకాల వివిధ జాతి మొక్కలను స్థానిక పంచాయతీ, పాఠశాల, ఖాళీ ప్రదేశాల్లో నాటారు. ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు జరిగాయి. గ్రామ పంచాయతీ కార్యదర్శి కె.సంజీవరెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.